టీఎన్‌జీఓ క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగ సంఘాల డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 20 : తెలంగాణ యాజమాన్య సంఘం, తెలంగాణ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన 2025 డైరీ, క్యాలెండర్లను కలెక్టర్ హనుమంతరావు కలెక్టరేట్‌లో సోమవారం వేర్వేరుగా ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ గంగాధర్, ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఉద్యోగ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, టీజీఓ అధ్యక్షుడు జగన్మోహన్‌ప్రసాద్, టీఎన్‌జీఓ అధ్యక్షుడు ధరణికోట భగత్, నాయకులు మహమ్మద్ ఖదీర్, కె.శ్రీకాంత్, పెండెం శ్రీనివాస్, శశికాంత్‌గౌడ్, శైలజ ఆనంద్, సిద్దేశ్వర్, ఆసిఫ్, మోహన్‌కుమార్, శ్రావణ్‌కుమార్, చంద్రారెడ్డి, జీటీఏ అధ్యక్షుడు పాశం కృష్ణమూర్తి, కార్యదర్శి గొట్టిముక్కల శ్రవణ్‌కుమార్, సభ్యులు మీనాక్షి, ప్రతిభ, హిమబిందు, సైదుల్‌రెడ్డి పాల్గొన్నారు.

'సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి'

మహాసభల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

బీబీనగర్, జనవరి 20 : సంగారెడ్డిలో ఈ నెల 25నుంచి 28వరకు జరుగనున్న సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పూర్తయినా పూర్తిగా అమలు చేయలేదన్నారు. నేటికీ రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా రూ.15వేలు కాకుండా 12వేల రూపాయలు మాత్రమే ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కనీస మద్దతు ధరకు చట్టం చేయాలని, కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయొద్దని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు సతీశ్, దేవేందర్‌రెడ్డి, శ్రవణ్, రమేశ్, రాజు, ఐలయ్య పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం ఆర్థిక సాయం

చెక్కు అందజేస్తున్న పాండురంగం

బీబీనగర్, జనవరి 20 : మండలంలోని కొండమడుగు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్నాక్స్ అందించేందుకు గ్రామానికి చెందిన కడెం పాండురంగం రూ.10 వేల చెక్కును ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవికి అందజేశారు. ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

గిరిజన ఉపాధ్యాయురాలు చందనకు సన్మానం

చందనను సన్మానిస్తున్న బంజారా ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు

సంస్థాన్ నారాయణపురం, జనవరి 20 : మండలంలోని కొర్రతండాకు చెందిన కొర్ర చందన గురుకుల పీజీటీ ఉద్యోగం సాధించింది. ప్రభుత్వ కొలువు సాధించిన చందనను మండల బంజారా ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సత్కరించారు. కార్యక్రమంలో ప్రేమ్‌సింగ్, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సురేశ్‌నాయక్, ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు వాంకుడోతు బన్సీలాల్, ఆంగోతు శంకర్‌నాయక్, కొర్ర జగ్రాం, ఉదావత్ లచ్చిరాంనాయక్, బద్యానాయక్, పాండునాయక్ పాల్గొన్నారు.

యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీసులు

యువకుడిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

రామన్నపేట, జనవరి 20 : ఆత్మహత్యకు యత్నించబోయిన యువకుడిని రామన్నపేట పోలీసులు కాపాడారు. మండలంలోని ఇస్కిళ్ల గ్రామానికి చెందిన యువకుడు రాపర్తి మహేశ్ సోమవారం రామన్నపేట – చిట్యాల మార్గంలో రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని 100కు ఫోన్ కాల్ వచ్చింది. వెంటనే పెట్రోలింగ్ వాహనంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాంబాబు, హోంగార్డ్ శేఖర్ అక్కడికి వెళ్లి యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. కౌన్సెలింగ్ ఇచ్చి గ్రామానికి తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

వధువు కావలెను

ఆర్య వైశ్య అబ్బాయి 36 M.Ed. పార్ట్ టైమ్ లెక్చరర్, వ్యవసాయం, 22 వేలు, ఆస్తి 70 లక్షలు, నల్లగొండ, వీరయ్య 9121325068, కోమట్ల అమ్మాయి కావలెను 1వ, M9HB, మునుగోడు రోడ్డు కు వ్రాయండి.

NLG-

PLOT FOR SALE

★యాదాద్రి టెంపుల్‌కి సమీపంలో మోత్కూర్ రోడ్, చీమల కొండూరులో రూ. 3,999/-లకే గజం భూమి అమ్మబడును. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. Ph: 7989747927.

NT-327005

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తుంగతుర్తి : 9182777638

'గ్రీవెన్స్'కు పెద్ద ఎత్తున తరలివచ్చిన బాధితులు

- తమ సమస్యలపై కలెక్టర్‌కు 150 మంది వినతులు

కలెక్టర్‌కు వినతిపత్రాలు అందిస్తున్న బాధితులు

నల్లగొండ, జనవరి 20: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేకు జిల్లా నలుమూలల నుంచి బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏకంగా 105 మంది కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వినతులు స్వీకరించిన కలెక్టర్ వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

యాదాద్రి పవర్‌ప్లాంట్ బాధితుల వినతి

యాదాద్రి పవర్ ప్లాంట్ కోసం భూమి తీసుకున్న సమయంలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు ఇవ్వడం లేదని పలువురు బాధిత రైతులు సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందించారు. 2016లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దామరచర్ల మండలం వీర్లపాలెం, దుబ్బతండా, సాత్‌తండా గ్రామాలకు చెందిన గిరిజనులకు ఎకరాకు రూ.5.90లక్షల చొప్పున చెల్లించి 487 మంది రైతుల నుంచి 650 ఎకరాలు తీసుకుందని..భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు ప్లాంట్ ప్రారంభించే సమయంలో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఉద్యోగాలు ఇవ్వకుండానే ప్లాంట్ ప్రారంభించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.

తమకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూమిని కొందరు కబ్జా చేశారని, దానిని స్వాధీనం చేసుకొని తమకు తిరిగి కేటాయించాలని కోరుతూ నకిరేకల్ గ్రామానికి చెందిన గిరిజనులు కలెక్టర్‌కు విన్నవించారు. జిల్లా కేంద్రంలో ఉన్న స్థలం, ఇంటిని ఏపీజీవీబీ బ్యాంక్‌వారు వేలం వేయగా తాను రూ.60 లక్షలకు కొనుగోలు చేశానని, అయినా సదరు ఇంటివారే బలవంతంగా కబ్జా చేశారని, ఈ విషయమై బ్యాంక్ వారు పట్టించుకోవడం లేదని తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కేంద్రానికి చెందిన గజ్జల నాగరాజు కలెక్టర్‌కు వినతి పత్రం అందచేశారు.

రాజాపేట ఎస్ఐగా అనిల్‌కుమార్ బాధ్యతలు

ఎస్ఐ అనిల్‌కుమార్

రాజాపేట, జనవరి 20 : హైదరాబాద్ మేడిపల్లి పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై వచ్చిన ఎస్.అనిల్‌కుమార్ మండల ఎస్ఐగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల కోసం మండల ప్రజలు సహకరించాలని కోరారు.

ముదిరాజ్ సంఘం అభ్యున్నతికి కృషి : ప్రసాద్

ఆలేరు టౌన్, జనవరి 20 : ముదిరాజ్ సంఘాల అభ్యున్నతికి కృషి చేస్తామని టీఎంజీఈఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఆలేరు పెద్దమ్మతల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజ్ వంశీయుల ఉద్యోగుల సమస్యలు, రాజకీయ రంగంలో వారి వాటా, హక్కులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆలేరు ముదిరాజ్ సంఘం నాయకులు పొన్నం బాలయ్య, నీల నరేశ్, పి.ఉపేందర్, కె.ఆంజనేయులు, ఎం.సంతోష్, ఎ.యాదగిరి, వై.కృష్ణ, కొండల్, కరుణాకర్, హుస్సేన్, అశోక్, కుమార్, క్రాంతి, చంద్రం పాల్గొన్నారు.

నెమిలకాల్వలో పశు వైద్య శిబిరం

వలిగొండ, జనవరి 20 : మండలంలోని నెమిలకాల్వ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధులకు చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 69 పశువులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు నిర్వహించడంతోపాటు 63 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. అనంతరం మండల పశు వైద్యాధికారి రామ్మోహన్‌రెడ్డి రైతులతో మాట్లాడుతూ మేలు రకమైన దూడల ఉత్పత్తి కోసం కృత్రిమ గర్భధారణ టీకాలు వేయించాలన్నారు. అనంతరం పాల దిగుబడి ఉత్పత్తిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి సంధ్య, మహేశ్, రేఖ, మల్లేశం, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి

చౌటుప్పల్, జనవరి 20 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు సీఐ మన్మథకుమార్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, మండలాధ్యక్షుడు బొడ్డు శ్రవణ్‌కుమార్, నాయకులు శ్రీనివాస్, శంకర్, గౌతమ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఐడీ కార్డులు అందజేత

సంస్థాన్ నారాయణపురం, జనవరి 20 : పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి సోమవారం ఉపాధ్యాయులకు ఐడీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లం దామోదర్, జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్, మండలాధ్యక్షుడు నంద్యాల చలపతిరెడ్డి, నాయకులు రామేశ్వర్, నర్సింహారెడ్డి, రాము, ఉష, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీపీఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం), జనవరి 20 : సంగారెడ్డిలో ఈ నెల 25నుంచి జరుగనున్న సీపీఎం రాష్ట్ర మహాసభల ప్రచార పోస్టర్లను మండల కేంద్రంలో సోమవారం విడుదల చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం, నాయకులు గోవర్ధన్, సత్తయ్య, సత్యనారాయణరెడ్డి, హైమద్, లింగారెడ్డి పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ సంఘం మండలాధ్యక్షుడిగా రమేశ్

యాదగిరిగుట్ట, జనవరి 20 : వీరశైవ లింగాయత్ సంఘం మండల నూతన కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జిలుగు అడివప్ప, గౌరవాధ్యక్షుడు కడపల సాంబయ్య సమక్షంలో పట్టణంలో సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొన్నె రమేశ్, గౌరవాధ్యక్షుడిగా శంకు కోటేశ్వర్, ఉపాధ్యక్షులుగా అంబేద భవానందం, యాలాల్ నవీన్, ప్రధాన కార్యదర్శిగా బద్ద అమర్నాథ్, సహాయ కార్యదర్శులుగా లింగాపురం నాగేందర్, కనకంటి నగేశ్, కోశాధికారిగా ఆలూరు ప్రభాకర్ ఎన్నికయ్యారు. అనంతరం యాదగిరిగుట్ట క్షేత్రంలో వీరశైవులకు నిత్యన్నదాన సత్రం నిర్మించాలని ప్రతిజ్ఞ చేశారు. నూతన కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అడివప్ప, గౌరవాధ్యక్షుడు సాంబయ్య సన్మానించారు.

మోదీ ఫాసిస్టు విధానాలను ఎండగడుతాం : పీవైఎల్

సమావేశంలో మాట్లాడుతున్న పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమార్

ఆలేరు టౌన్, జనవరి 20 : ప్రధాని నరేంద్ర మోదీ మతోన్మాద, ఫాసిస్టు విధానాలను ఎండగడుతామని పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. పట్టణంలోని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 22న ఆలేరులో జరిగే రెండు ప్రగతి శీల యువజన సంఘాల ఐక్యతా సభకు యువతరం అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కేంద్రంలో బీజేపీ సర్కారు ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి మాదిగ, మాలల మధ్య ఘర్షణ వాతావరణ సృష్టిస్తుందని మండిపడ్డారు. మోదీ ఆపరేషన్ కగార్‌లో ఒక మావోయిస్టును చూపి అమాయక ఆదివాసీలకు చంపుతున్నారని విమర్శించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మారుజోడు సిద్ధేశ్వర్, నాయకులు సాదుల శ్రీకాంత్, ఎల గందుల సిద్ధులు, శికిలం వెంకటేశ్, నాగరాజు, నరేశ్, సాయిరాం, యాదగిరి, సాయి పాల్గొన్నారు.

గ్రామ సభలను ప్రశాంతంగా నిర్వహించాలి

ఆత్మకూరు(ఎం) సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రాజారాం

ఆత్మకూరు(ఎం), జనవరి 20 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కోసం ఎంపికైన లబ్ధిదారుల జాబితాను ప్రకటించేందుకు ఈ నెల 21నుంచి 24వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో జరగనున్న గ్రామసభలను ప్రశాంతంగా జరుపుకోవాలని మండల ప్రత్యేకాధికారి రాజారాం అన్నారు. గ్రామసభల నిర్వాహణపై మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం సింగారం, రాయిపల్లి, లింగరాజ్‌పల్లి, మోదుగుబావిగూడెం, సర్వేపల్లి, ఉప్పలపహాడ్ గ్రామాల్లో, 22న మోదుగుకుంట, పల్లెపహాడ్, పల్లెర్ల, కూరెళ్ల, మొరిపిరాల, పోతిరెడ్డిపల్లి, 23న కొరటికల్, రాఘవాపురం, తిమ్మాపురం, కప్రాయపల్లి, పుల్లాయిగూడెం, రహీంఖాన్‌పేట, 24న ఆత్మకూరు(ఎం), పారుపల్లి, తుక్కాపురం, టి.రేపాక, సారగండ్లగూడెం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ రాములు నాయక్, డిప్యూటీ తాసీల్దార్ సఫియొద్దీన్, ఎంపీఓ లోకేశ్వర్‌రెడ్డి, ఆర్ఐ మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

'మసీదుల్లో వసతులు కల్పించాలి'

మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డికి వినతి పత్రం ఇస్తున్న భువనగిరి వక్ఫ్‌బోర్డు కమిటీ మాజీ చైర్మన్ ఎండీ షరీఫ్

భువనగిరి అర్బన్, జనవరి 20 : శబే మెరాజ్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో గల అన్ని మసీదుల్లో మౌలిక వసతులు కల్పించాలని భువనగిరి వక్ఫ్ బోర్డు కమిటీ మాజీ చైర్మన్ ఎండీ షరీఫ్ కోరారు. మసీదుల్లో వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి వినతి పత్రం అందజేశారు. మసీదుల్లో నమాజ్ నిర్వహిస్తారని, మసీదుల ఆవరణ, ముందు భాగంలో శానిటేషన్, లైట్లు, సున్నం లైనింగ్ ఏర్పాటు చేయించాలని కోరారు.

నేడు చిట్యాలలో దివ్యాంగుల బస్‌పాస్ మేళా

చిట్యాల, జనవరి 20 : చిట్యాలలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం దివ్యాంగుల బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కమిషనర్ వీరేందర్, ఆర్‌టీసీ ప్రతినిధి కృష్ణారెడ్డి సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. పింఛను పొందే దివ్యాంగులందరూ సదరమ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, రూ.50 తీసుకొని రావాలని సూచించారు.

గంజాయి విక్రయిస్తున్న నిందితులు అరెస్ట్

నీలగిరి, జనవరి 20 : గంజాయి విక్రయించడంతో పాటు దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి తెలిపారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నార్కట్‌పల్లి పట్టణ శివారులోని మద్రాస్ ఫిల్టర్ కాఫీ షాపునకు దగ్గరలో గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ క్రాంతికుమార్ దాడి చేసి అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి హైదరాబాద్‌లోని హయత్‌నగర్ బంజారా కాలనీలో స్థిరపడిన కొడావత్ విక్రమ్, వడ్త్యా నాగరాజు, ధనావత్ సందీప్, జరుప్లా నవీన్‌కుమార్‌గా గుర్తించినట్లు చెప్పారు. ఈజీ మనీకి అలవాటు పడిన నిందితులు చిన్నతనం నుంచే దొంగతనాలకు అలవాటు పడినట్లు పేర్కొన్నారు. వీరు హైదరాబాద్‌లోని ధూల్‌పేట నుంచి గంజాయి తీసుకొచ్చి చిన్న ప్యాకెట్లుగా మార్చి నార్కట్‌పల్లిలో ఎంజీయూ, కామినేని విద్యార్థులతో పాటు ఇతరులకు అమ్ముతున్నట్లు విచారణలో తేలిందన్నారు. గతంలో దొంగతనాలకు ప్పాడడంతో కొడావత్ విక్రమ్‌పై 20 కేసులు, వడ్త్యా నాగరాజుపై 11కేసులు, ధనావత్ సందీప్‌పై 23కేసులు, జరుప్లా నవీన్‌కుమార్‌పై నాలుగు కేసులు ఉన్నట్లు తెలిపారు. జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత కూడా బైకుల దొంగతనాలు చేస్తున్నారు. ప్రస్తుతం వీరిపై నార్కట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో నాలుగు కేసులు, చౌట్టుప్పల్‌లో మూడు కేసులు, వనస్థలిపురంలో ట్యాబ్ దొంగతనం, సరూర్‌నగర్‌లో ఇంట్లో చోరీ చేసిన కేసులు ఉన్నట్లు వెల్లడించారు. వారి నుంచి 2కేజీల గంజాయి, నాలుగు బైక్‌లు, ఒక ట్యాబ్ స్వాధీనం చేసుకున్నట్ల తెలిపారు. సమావేశంలో నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ క్రాంతికుమార్, ఏఎస్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

బీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఆటో యూనియన్ నాయకులకు నియామకపత్రాలు అందిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మిర్యాలగూడ, జనవరి 20: బీఆర్‌టీయూ రాష్ట్ర అనుబంధ సంస్థ అయిన తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ క్యాలెండర్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నాజర్‌అలీమీర్జా ఆధ్వర్యంలో పలువురు సంఘం నాయకులు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికైన సంఘం మిర్యాలగూడ నాయకులకు కేటీఆర్ నియామక పత్రాన్ని అందించారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమించాలని కేటీఆర్ సూచించినట్లు నాజర్‌అలీ మీర్జా విలేకరులకు తెలిపారు. కార్యక్రమంలో మహ్మద్ పర్వేజ్, నాయకులు పాల్గొన్నారు.

హామీలపై నిలదీస్తున్నందుకే కేటీఆర్‌పై అక్కసు

- బీఆర్ఎస్ నాయకుడు ప్రసన్నరాజ్

సమావేశంలో మాట్లాడుతున్న నలగాటి ప్రసన్నరాజ్

నకిరేకల్, జనవరి 20 : రైతుల సమస్యలపై పోరాడడంతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్కసు ప్రదర్శిస్తున్నారని, అందులో భాగంగానే ఈ నెల 21 నిర్వహించతలపెట్టిన మహాధర్నాకు పోలీసులతో అనుమతి నిరాకరిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ అన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని తన ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు. నల్లగొండలో నిర్వహించనున్న రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడాన్ని ఖండించారు. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ 420 హామీలిచ్చిందన్నారు. ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతావేవీ అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి బోనస్ రూ.500 ఇవ్వాలని అన్ని జిల్లాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని, నల్లగొండలో ధర్నా చేయాలని వారం రోజుల క్రితమే నిర్ణయించామని తెలిపారు. రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కో గ్రామంలో 300కు పైగా దరఖాస్తులు వస్తే 20 రేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చెల్లా కృష్ణారెడ్డి, కట్టంగూర్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, నకిరేకల్ పట్టణ అధ్యక్షుడు సైదిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, నాయకులు చిట్యాల రాజిరెడ్డి, ముప్పిడి యాదయ్య, జి. శ్రీనివాస్, మాదగోని అరుణ్‌కుమార్, మల్లేశ్‌గౌడ్, జమాల్ పాషా, సతీశ్, రాజు, చౌగోని శంకర్, గిద్దె అంజయ్య, బొడ్డు వెంకన్న, రాజశేఖర్, గోగు బాలసైదులు, సతీశ్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దస్రూనాయక్

సమావేశంలో మాట్లాడుతున్న రమావత్ దస్రూనాయక్

కొండమల్లేపల్లి, జనవరి 20 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు రూ.12 వేలు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. రైతు రుణమాఫీ కూడా ఇంకా 70 శాతం మందికి అమలు కాలేదన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా మహిళలకు రూ.2500 ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. రైతులకు మద్దతు తెలిపేందుకు నల్లగొండలో నిర్వహించతలపెట్టిన ధర్నాకు అనుమతి నిరాకరించడం సిగ్గుచేటని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నాయిని శ్రవణ్‌రెడ్